నవభూమి
తెలంగాణ
అనుబంధం
07 అక్టోబర్,2024 సోమవారం పేజీలు:6
www.epaper.navabhoomi.in



డిజిటల్ కార్డు సర్వేను

# పకడ్బందీగా నిర్వహించాలి



**ఎదులాపురం-నవభూమి** : ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ పైలట్ ప్రాజెక్టు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం పట్టణంలోని వార్డు నంబర్ 11, 12లో కొనసాగుతున్న సర్వేను పరిశీలించారు. సర్వే నిర్వహిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, రైతు బీమా, రైతు భరోసా, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి వివరాలు 30 శాఖలు 30 రకాలుగా సమాచారాన్ని సేకరించడంతో సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు. ఈ నెల 7వ తేదీ వరకు ఈ సర్వే కొనసాగుతుందని, తప్పులు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్, మావల తహసీల్దార్లు శ్రీనివాస్, వేణు, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, వార్డు కౌన్సిలర్ షానవాజ్, తదితరులున్నారు. పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలి. అంగన్‌వాడీలకు వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం మండలంలోని ఆడెగాం(బీ) అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. రిజిష్టర్లు, రికార్డులు, వంట గది, కిచెన్ గార్డెన్‌ను పరిశీలించారు. చిన్నారులకు చదవడం, రాయడం నేర్పాలని, మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలని సూచించారు. అనంతరం ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, డిప్యూటీ సీఈవో కలిందిని, ఎంపీడీవో లక్ష్మణ్, కార్యదర్శులు పురుషోత్తం, హిమబిందు, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు. పకడ్బందీగా నిర్వహించాలి. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని నిర్మల్ కలెక్టర్ అభిలష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కో సం పైలెట్ ప్రాజెక్టు కింద నిర్మల్ పట్టణం 42 వ వార్డు(చింతకుంట)లో శుక్రవారం నిర్వహించిన ఇంటింటి సర్వేను ఆమె పరిశీలించా రు. సర్వేలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబాల ఆధారం గా సర్వే చేస్తున్నామని కొత్త కుటుంబాల వివరాలను ఆధార్ కార్డు ద్వారా నమోదు చేస్తున్నట్లు సర్వే బృందం కలెక్టర్‌కు వివరించారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాలు, వార్డుల్లో సర్వేలో తప్పులు లేకుండా చూడాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ రాజు, మెప్మా పీడీ సుభాష్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిత్యావసరాల ధరలు తగ్గించాలి



**బెల్లంపల్లి-నవభూమి** : రోజు రోజుకూ పెరుగుతున్న నిత్యావసరాల ధరలు తగ్గించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఉల్లిగడ్డ, అల్లం, వెల్లుల్లి తదితర నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే నిత్యావసర ధరలు తగ్గిస్తామని ప్రకటించిన మోదీ ఇప్పుడు నోరు మెదపడం లేదని మండిపడ్డారు. కృత్రిమ కొరత సృష్టిస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, పూర్ణిమ, లక్ష్మీనారాయణ, ఉపేందర్, చంద్రమాణిక్యం, బాపు, అమృత,సోని, ఐలయ్య, రాంచందర్, రాజం, తిలక్, శ్రీను, ప్రశాంత్, తిరుపతి, మారాలు, రాజలింగం, వెంకటస్వామి, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అన్యాయం చేస్తారా



**శ్రీరాంపూర్-నవభూమి** : 'జాతీయ సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలు సర్కారుతో కుమ్మక్కై కార్మికులకు అన్యాయం చేస్తున్నాయి. ఒక్కో కార్మికుడికి రూ. 4 లక్షల వాటా రాకుండా చేశాయి.' అని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. శనివారం శ్రీరాంపూర్ ఆర్కే-6 గనిపై ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్షణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సర్కారుకు లొంగిపోయి కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. రూ. 4701 కోట్ల లాభాల్లో 33 శాతం అంటే రూ. 1551 కోట్లు కార్మికులకు ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ కేవలం రూ. 796 కోట్లు ఇస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, దమ్ముంటే సింగరేణికి బకాయిలున్న రూ. 23 వేల కోట్లను తెప్పించాలని డిమాండ్ చేశారు. టీబీజీకేఎస్ కార్మికుల పక్షాన నిలబడి.. యాజమాన్య వ్యతిరేక విధానాలపై పోరాడుతున్నదన్నారు. కార్మికుల కోసం సర్కారు అనుకూల సంఘాలు పోరాడ లేవని, దీనివల్ల కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని కార్మికులు గమనించాలని కోరారు. కేసీఆర్ సర్కారులో కార్మికులకు అనేక హక్కులు, సౌకర్యాలు కల్పించామని, ఆయన వల్లే ఈ రోజు 20 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. రాజకీయజోక్యంతో కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. కొందరైతే ఎమ్మెల్యేలు జీఎంలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు స్నేహ పూర్వక వాతావరణం ఉండేదని తెలిపారు. 33 శాతం లాభాల వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న గోదావరిఖని హెడ్డాఫీస్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టబోతున్నామని, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్ దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ హాజరవుతారన్నారు.



## శేరిపల్లి గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**మెదక్-నవభూమి :** నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. నూతన గ్రామ గౌడ సంఘం అధ్యక్షులుగా తాళ్ల రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గా నర్సింలు గౌడ్, కార్యదర్శిగా మధుకర్ గౌడ్, ఉప కార్యదర్శిగా అశోక్ గౌడ్, కోశాధికారిగా స్వామి గౌడ్, సందిగారి చంద్రం గౌడ్, గౌరవ అధ్యక్షులుగా కృష్ణగౌడ్, చంద్రంగౌడ్, కృష్ణాగౌడ్, చంద్రంగౌడ్, సలహాదారులు ఎస్.శ్రీనివాస్ గౌడ్, టి.పాపగౌడ్, టి.మల్లేశం గౌడ్ చిన్న, టి.బాలాగౌడ్, టి.రామాగౌడ్, ఎస్.రామాగౌడ్,కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ, మల్లేశం గౌడ్, వెంకట్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చంద్రం గౌడ్, వెంకట్ స్వామి గౌడ్, శివకుమార్ గౌడ్, రామగౌడ్ లతో పాటు పలువురిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ.. తాము గ్రామ గౌడ సామాజిక అభివృద్ధికి తోడ్పడుతామని, కృషి చేస్తామని తెలిపారు.

## 8న ఏబి ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళా

### నిరుద్యోగ యువతీ యువకులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళ సద్వినియోగం చేసుకోవాలి :జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏ.బి ఫంక్షన్ హాల్ లో ఈనెల తేది: 08:10:2024 మంగళవారం నాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరగబోతుంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఈ జాబ్ మేళా %ుఎ=జుణ్ణ ×ు% గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సౌజన్యంతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 40ం కంపెనీలకు పైగా పాల్గొనడం జరుగుతుంది. కనీస వేతనం 12000/- నుంచి మొదలు ఉంటుందని, 10వ తరగతి, ఇంటర్, డిప్లమో, ఐటిఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ అండ్ ఫార్మసీ మొదలగు విద్యార్హత కలిగిన యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు వాల్ పేపర్ లోని స్కానర్ ద్వారా స్కాన్ చేస్తే బయోడేటా ఫామ్ ఉంటుంది అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మెగా జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు బయోడేటా ఫామ్ తో పాటు జిరాక్స్ సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని ఎస్పీ కోరారు.

## జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా సత్తు మల్లేష్

**చొప్పదండి,అక్టోబర్6(నవ భూమి) :** కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా సత్తు మల్లేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి. చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామానికి చెందిన మల్లేష్ టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితులుగా పేరుపొందారు. సత్తు నియామకం పట్ల పలువురు హర్ష వ్యక్తం చేశారు.



### కార్యదర్శిని వేధించిన వారిని

# వెంటనే అరెస్టు చేయాలి

- రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల వీరన్న

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి :**తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం కురవి మండల అధ్యక్షులు ఇరుగు వెంకన్న అధ్యక్షతన, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల వీరన్న విగ్రహానికి పూలమాలవేసి విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దళిత రత్న కామ సంజీవరావు,విద్యావంతుల సిండికేట్ రాష్ట్ర కన్వీనర్ గూగుల్ కిషన్ నాయక్ మాట్లాడుతూ...కురవి మండలంలోని తట్టుపల్లి గ్రామం చెందిన పంచాయతి కార్యదర్శి వంగూరి నాగలక్ష్మీనీ అదే గ్రామానికి సంబంధించిన దొంతు యాదగిరి గౌడ్(డి.వై.గిరి) అను అతను ఒక సంవత్సరం నుండి తట్టుపల్లి గ్రామానికి పంచాయతీ సెక్రెటరీగా నిధులు నిర్వర్తిస్తున్న అధికారిని మానసిక ఒత్తిడికి గురి చేస్తూ వేధింపులకు గురి చేస్తూ లైకింగ్కంగా వేధిస్తూ ఆమె ఆత్మహత్యకు పాల్పడ్డ డి.వై.గిరి వెంటనే అరెస్టు చేయాలని పలు దళిత గిరిజన సంఘాలు అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపే డిమాండ్ చేశారు. మహబూబాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మిని పలు దళిత,గిరిజన సంఘాలు పరామర్శించి,కురవి మండల కేంద్రానికి విచ్చేసి తట్టుపల్లి గ్రామానికి పంచాయితీ కార్యదర్శి గా పనిచేస్తున్న పలు ఇబ్బందులకు గురిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు అన్నారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి.. పలు సంఘాలు మాట్లాడుతూ... డి.వై.గిరి గౌడ్ డివైగిరిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్,ఆల్



ఇండియా షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సోమవారపు వీరస్వామి, బహుజన సమాజ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు ఐయితం ఉపేందర్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్, అంబేద్కర్ యువజన సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు మాట్లాడుతూ... డి.వై.గిరి గతంలో కూడా దళిత మహిళలపై ఎన్నో సంఘటనల మహిళలపై వివక్షత చూపుతూ గతంలో కూడా ఇలాంటి ఆరోపణలు చవిచూడడం జరిగిందని వారన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు కామెండ్ల వీరన్న,స్కూల్ మాజీ చైర్మన్ మిరియాల లక్ష్మయ్య,ఇరుగు రవీందర్,కందిపాటి వీరన్న,మండల యూత్ నాయకులు కొర్ని అనిల్,జంగం రవి,మహంకాళి మల్లయ్య,పలు సంఘాలు నాయకులు పాల్గొని వెంటనే అరెస్టు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు.

### ఎంఎస్ వెల్డింగ్ వర్క్ షాప్

# పారంభించిన గద్వాల ఎమ్మెల్యే

- బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- జడ్పీ చైర్మన్ సరిత









**వీపనగండ్ల అక్టోబర్ 7 నవభూమి :** గద్వాల పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎస్ వెల్డింగ్ వర్క్ షాప్ రూరల్ పోలీసు స్టేషన్ ఎదురుగా ప్రారంభోత్సవానికి ఎండి సర్దార్, ఎండి రసీదు, ఎండి ముజీబ్, ఆహ్వాన మేరకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల జడ్పీ చైర్మన్ సరిత నూతన ఎం.ఎస్ వెల్డింగ్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి డిజైన్ ఉండే విధంగా చూడాలని ఎంఎస్ వెల్డింగ్ షాప్ యజమానులను కోరారు. అలాగే ఎం ఎస్ వెల్డింగ్ షాప్ జమాని పిలుపు మేరకు దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్ హాజరు అయ్యారు ఈ సందర్భంగా ఎంఎస్ వెల్డింగ్ వర్క్ షాప్ యజమాని ఎండి రషీద్, ఎండి ముజీబ్, ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎస్ వెల్డింగ్ షాప్ ను తన కుటుంబ సభ్యులతో కలిసి నూతన షాపును రుబ్బన్ కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఎండి సర్దార్,అలాగే గద్వాల జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలు పొందుతూ ఇలాంటి షాపులు మరిన్ని జిల్లా చుట్టూ ప్రక్కల ప్రారంభించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జర్నలిస్టు పెబ్బేరు స్వామీ, తాటికుంట తిరుమల్, ఆయా పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే ముఖ్య అనుచరులు, జడ్పీ చైర్మన్ ముఖ్య అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవి ఆశీస్సులు అందరిపై ఉండాలి..

### కొలిచిన భక్తులకు కొంగు బంగారం.. బంగారం మైసమ్మ తల్లి

### ముదిరాజ్ నాయకులు శ్రీధర్ వర్మ



**షాద్‌నగర్ – నవభూమి :** అన్నపూర్ణ దేవి ఆశీస్సులు అందరిపై ఉండాలని పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు ఆకాంక్షించారు. షాద్ నగర్ కేశంపేట్ బైపాస్ ఎంతో పురాతనమైన శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయ నిర్వాహకులు అందే మోహన్, అందే శ్రీకాంత్ ఆధ్వర్యంలో దేవిశరన్నవరాత్రి లో భాగంగా శనివారం షాద్నగర్ వాస్తవ్యులు మహేష్ వర్మ భాగ్యరేఖ ముదిరాజ్, శ్రీధర్ వర్మ విజయలక్ష్మి ముదిరాజ్ దంపతులు మరియు గుడాల గిరిబాబు, భాగ్యలక్ష్మి దంపతులు పిట్టల అంజిబాబు మాధవి దంపతులు, దేవి శరన్నవరాత్రిలో మూడవరోజు అయిన అన్నపూర్ణాదేవి మహేశ్ వర్మ భాగ్యరేఖ, శ్రీధర్ వర్మ విజయలక్ష్మి, గిరిబాబు భాగ్యలక్ష్మి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు అమ్మవారికి 111 లడ్డుతో హారతి ఇచ్చారు. ఆ చల్లని తల్లి దీవెనలు అందరిపై ఉండాలని అన్నపూర్ణాదేవి ఆశీస్సులు పాడిపంటలతో ప్రజలు సంతోషంగా ఉండాలని కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూజ నిర్వహించిన వారు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నపూర్ణాదేవి అలంకరణలో సాక్షాత్తు దుర్గాదేవి రూపమైన మూడవరోజు అన్నపూర్ణాదేవి అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మంగ అశోక్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు ప్రదీప్ ముదిరాజ్, రాజేష్ యాదవ్, పెద్దలు మంగ వెంకటేష్, అందె పైలయ్య, చింతగూడెం అంజయ్య, టైలర్ రమేష్, అశోక్, తుమ్మల గణేష్, విట్యాల శ్రీకాంత్, స్వామి, రాజు, స్వామి కుమార్, స్వామి, బాలు, పనింద్ర, గుడాల కార్తీక్ వర్మ, శ్రీ దత్తవర్మ అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన బాల్క సుమన్

**రామకృష్ణాపూర్ అక్టోబర్ 06 నవభూమి :** బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు,మాజీ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదివారం పట్టణంలో పర్యటించి, పలువురుని పరామర్శించారు.స్థానిక 12వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు ఓదెలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారి స్వగృహంలో కలిసి పరామర్శించారు.అలాగే పట్టణ సాక్షి దినపత్రిక పాత్రికేయులు పొన్నాల సుమన్ తండ్రి విజయ రావు ఇటీవల స్వర్గస్తులయ్యారు. వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# పుట్టుకొస్తున్న ఆర్ఎంపీ డాక్టర్ల కేంద్రాలు

- చెప్పుకోవడానికి సిగ్గుచేటు
- రోజు రోజు వారి దందా మరో రకంగా
- జ్వరం వచ్చిందంటే చాలు టెస్ట్ చేయాల్సిందే




**కౌడిపల్లి–నవభూమి :** మండల కేంద్రంలో రోజురోజుకు పుట్టుకొస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలు డాక్టర్ అనే మారుపేరుతో చెడు దందా కార్యక్రమాలు అనేకం చెప్పుకోవడానికి సిగ్గుచేటు ఒకటి రెండు కాదు ప్రతి రోజు తంతులో వీరి హస్తం సామాజిక ప్రజానీకానికి అనేక రకాలుగా అనారోగ్య కారణాలు చెప్పి మరి డబ్బులు వసూల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలు రోజు రోజుకు కౌడిపల్లి మండల కేంద్రంలో 20 నుండి 30 వరకు ఆర్ఎంపీ డాక్టర్ల కేంద్రాల నిర్వాహం రోజు వచ్చే వారికి చేయాల్సిన వారి ప్రథమ చికిత్సలు మరచి వారికి రోగాల పడ్డారని డబ్బుల వాసుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ఈ విషయంపై మెదక్ జిల్లా అధికారులు కంటికి కాన రావ ఈ విషయం చెప్పడానికి కౌడిపల్లి మండల ప్రజా నాయకులకు కళ్ళు కనపడడం లేదు అని చెప్పడానికి నిదర్శనం డబ్బుల వసూల సమయంలో ఉన్న అధికారులు రోజు జరిగే తంతు వారికి మందు బాటిల్ తో సమానం రోజు వారి తెప్పించే మందుతో జలస ప్రజల ఆరోగ్యంపై వారు చేసే ప్రయత్నాలు శూన్యం దూరంలో కౌడిపల్లి ఆర్ఎంపి డాక్టర్ విషయంపై నిలదీసే వారిపై వీరి వ్యక్తిగత గా వారి యొక్క కార్యకలాపాలు ఇది జరగడం తంతుగా మారుతున్న ఇప్పటివరకు స్పందించని జిల్లా అధికారులు జరుగుతున్న నిర్లక్ష్యం చేయడం వచ్చేవారిపై అనేక రకాలుగా ఇబ్బంది కలిగించే కార్యక్రమాలను చేయడం వారి యొక్క తంతు ఉన్న ఆర్ఎంపి డాక్టర్ల విషయమై బోధన్ హైదరాబాద్ రహదారిపై ఉన్నటువంటి ప్రథమ శక్తి కేంద్రాలు ఇప్పటివరకు ప్రథమ చికిత్స కేంద్రాలుగా చేసిన పని దాఖలాలు లేవు అయినా ఉన్నతాధికారులు నిత్యం పదేపదే మెదక్ హైదరాబాద్ రహదారిపై నడుస్తున్న వారికి కంటికి కానరావు ఈ విషయంపై కౌడిపల్లి మండల ప్రజలు మండిపడుతున్నారు

# అన్నదాతలు నష్టపోతారంటున్న రైతు సంఘాలు



**ఆదిలాబాద్–నవభూమి :** ఆదిలాబాద్ జిల్లాలో ఈ ఏడాది సోయాబిన్ పంట దిగుబడి ఆశా జనకంగా ఉన్నా కొనుగోళ్లలో ప్రభుత్వం విధించిన నిబంధనలతో రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. జిల్లాలో శుక్రవారం సోయా కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో స్థానిక ఎమ్మెల్యే పాయల్‌శంకర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి సోయా కొనుగోళ్లను ప్రా రంభించారు. ఆదిలాబాద్ జిల్లాలో రైతులు వానాకాలం లో 71,226 ఎకరాల్లో సాయాబిన్ పంటను సాగు చేశా రు. సీజన్‌లో 4,27,356 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేసి ప్రభుత్వ రంగ సంస్థ నాఫెడ్ ద్వారా కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశారు. ఇటీవల జరిగిన సమావేశంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.6 క్వింటాళ్ల సీలింగ్‌తో రైతులకు నష్టం.ఈ ఏడాది రైతులు ఊహించిన విధంగా ఎకరాకు 8 క్వింటాళ్లకుపైగా పంట దిగుబడులు వచ్చాయి. పంట కొనుగోళ్లలో ప్రభుత్వం విధించిన నిబంధనలు రైతుల పాలిట శాపంగా మారాయి. ఎకరాకు 6 క్వింటాళ్లు మా త్రమే కొనుగోలు చేస్తుండడంతో రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చింది. అదనంగా దిగుబడి వచ్చిన పంటను విక్రయించేందుకు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సి ఉంటుంది. మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 4892 ఉండ గా ప్రైవేట్ వ్యాపారులు రూ.4300 మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో రైతులు క్వింటాల్‌కు రూ.600 వరకు న ష్టపోవాల్సి వస్తున్నది. పంట కొనుగోళ్లలో కోతలు విధించడం, తేమ, పంట నాణ్యత పేరిట ధరలు తగ్గిస్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంట కొనుగోలులో సీలింగ్ ఎత్తివేయాలని రైతుల వద్ద ఉన్న మొత్తం పంటను కొనుగోలు చేయాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఎకరాకు 12 క్వింటాళ్లు కొనాలి..ఈ ఏడాది సోయాబిన్ పంట దిగుబడులు బాగున్నాయి. ఎకరాకు 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ప్రభుత్వం జిల్లాలో నాఫెడ్ ద్వారా సోయాబిన్ పంట కొనుగోళ్లను ఏర్పాటు చేసి ఎకరాకు 6 క్వింటాళ్ల చొప్పున మాత్రమే సేకరిస్తామని అంటున్నారు. పంట కొనుగోళ్లలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం సరికాదు. రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చిన సోయాను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి. ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు సేకరించాలి. సోయాబిన్‌లో సహజంగా ఎక్కువ తేమ ఉంటుంది. తేమ శాతం నిబంధన సైతం సవరించాలి. %-% బండి దత్తాద్రి, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు, ఆదిలాబాద్ రైతులు నష్టపోతారు.. సోయా కొనుగోళ్లలో ప్రభుత్వ నిబంధన ఫలితంగా రైతులు నష్టపోయే పరిస్థితి నెలకొన్నది. మద్దతు ధర క్వింటాల్‌కు రూ.4892 ఉండగా ప్రైవేట్ వ్యాపారులు రూ.4300తో కొంటున్నారు. దీంతో క్వింటాల్‌కు రూ.600 వరకు నష్టం జరుగుతున్నది. ప్రైవేట్ వ్యాపారులు పంట కొనుగోళ్లలో కోతలు పెడుతారు. డబ్బులు అప్పటికప్పు డు ఇస్తే రూ.100కు రూ.2 కోత విధిస్తారు. ప్రైవేట్ వ్యాపారులకు పంటను విక్రయిస్తే రైతులు పలు విధాలుగా నష్టపోతారు. ప్రభుత్వమే రైతుల పంటను మొత్తం కొనాలి.

# తప్పులు లేకుండా సమాచారం సేకరించాలి



**సిద్దిపేట–నవభూమి :** ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి తప్పులు లేకుండా సమాచారం సేకరించాలని రాష్ట్ర రోడ్డు భవవనాలశాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన సూచించారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని 34వ వార్డులో కలెక్టర్ మనుచౌదరితో కలిసి అధికారులు నిర్వహిస్తున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్వే చేస్తున్నప్పుడు కుదిరితేనే కుటుంబ సభ్యుల గ్రూపు ఫోటోలు తీసుకోవాలన్నారు. సర్వేను వేగంగా, పారదర్శకంగా పూర్తిచేయాలన్నారు. అనంతరం హెూటల్ మినర్వాలో ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై అధికారులకు ఆమె దిశానిర్దేశం చేశారు. పారదర్శకంగా సర్వే చేయాలి : సంగీత ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలని సీఎంవో జాయింట్ సెక్రటరీ సంగీత అధికారులకు సూ చించారు. శనివారం గజ్వేల్ మున్సిపల్‌లోని 17 వార్డులో చేపడుతున్న సర్వేను కలెక్టర్ మనుచౌదరితో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన పూర్తి సమాచారం ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఉండాలన్నారు. ఏ ఒక్క ఇంటిని మర్చిపోకుండా సర్వే చేయాలన్నారు. ఈ సర్వే 8వ తేదీ వరకు కొనసాగుతుందని, ఇప్పటివరకు 80శాతం పూర్తయిందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో బన్సీలాల్, తహసీల్దార్ శ్రవణ్, కమిషనర్ నర్సయ్య, ఆర్ఐ కృష్ణ పాల్గొన్నారు.

## తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి అక్టోబర్ 06 ( నవభూమి) :** మంచిర్యాల జిల్లా భీమారం మండలం కాజిపల్లి గ్రామంలో మాజీ పశు సంవర్ధక శాఖ మంత్రివర్యులు సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అధ్యక్షతన ఘనంగా జరిపారు.తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు సందర్భంగా ఈరోజు బడి పిల్లల మధ్య కేక్ కట్ చేసి ఫ్రూట్స్ బిస్కెట్స్ పంపిణీ చేశారు.అనంతరం గ్రామ మహిళలకు చీరల పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో చవ్వ శివ యాదవ్,మారం సత్యనారాయణ యాదవ్, కొమ్ము శ్రీనివాస్ యాదవ్, దాడి రాజబాబు యాదవ్, సత్యనారాయణ, కళ్యాణ్, మహేందర్,భాస్కర్ యాదవ్, మహిళలు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాలను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

***రామకృష్ణాపూర్ అక్టోబర్ 06 నవభూమి :*** పట్టణంలోని స్థానిక ఆర్కే 1 మార్కెట్,సూపర్ బజార్ ఏరియాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలలో కొలువుదీరిన దుర్గామాతను ఆదివారం మాజీ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ దర్శించుకున్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయా మండపాల సభ్యులు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ నాయకులు,ఆయా మండపాల సభ్యులు పాల్గొన్నారు.





# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

**కల్వకుర్తి,తలకొండపల్లి,అక్టోబర్ 6,(నవ భూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):**-రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతు చనిపోవడం జరిగింది.ఈ విషయం పడకల్ %దీ=నా% నాయకుల ద్వారా తెలుసుకున్నఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి,ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గొలుసాం శ్రీశైలం, గోవిందు,జంగయ్య మాజీ వార్డ్ మెంబర్ అత్తెన పాండు,మాజీ వార్డ్ నెంబర్ అనిత ఎల్లయ్య,బర్ల సత్యనారాయణ,బత్తుల వెంకటయ్య,బట్టు వెంకటయ్య,మర్రి కృష్ణయ్య,చింపిరి మహేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# ప్రజలందరి ప్రభుత్వం ఇది..

# వివక్షతకు తావే లేదు

**కల్వకుర్తి,అక్టోబర్ 6,(నవభూమి న్యూస్ ప్రతినిధి):**-కల్వకుర్తి నియోజకవర్గం లో వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా రాబోతున్నటు వంటి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి,మెంబర్ ఆఫ్ కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు చల్లా వంశీచందర్ రెడ్డి,డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట శాసనసభ్యులు, వస్తున్నారని మీడియ,విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలియజేశాడు. ముందుగా కడ్తాల్ మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ ప్రారంభిస్తారు అక్కడే కళ్యాణ లక్ష్మి చెక్కులు,గౌడ్స్ కి కాటమయ్యకి కిట్ల పంపిణీ చేయడం జరుగుతుంది.అక్కడి నుండి వెల్దండ మండలం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కి హాస్టల్ గదులు శంకుస్థాపన చేస్తారు. కల్వకుర్తిలో సీసీ రోడ్లు,కుల సంఘ భవనాలు,మినీ స్టేడియం పెండింగ్ పనులు,కేజీవిపి స్కూల్ ని జూనియర్ కాలేజీ,గా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు.అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలియజేశారు చేశారు.ఈ సమావేశంలో బాలాజీ సింగ్,బృంగి ఆనంద్ కుమార్,విజయ్ కుమార్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

**సంగారెడ్డి-నవభూమి** : రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని వైద్యారో గ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై శనివారం సంగారెడ్డి కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరం లో కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సన్నరకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోళ్లకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఏ-గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ.2320, సాధారణ రకానికి రూ.2300 చొప్పున మద్దతు ధర చెల్లించడం తోపాటు సన్న రకానికి ప్రభుత్వం అదనంగా రూ.500 చొప్పున బోనస్ అందించనున్నదని తెలిపారు. జిల్లాకు ఇతర రాష్ట్రాల నుంచి సన్నరకం ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున, అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సమన్వయం తో ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలని యంత్రాంగానికి కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## సామాజిక సేవ లక్ష్యంగా సంగాయిపేట యువకుడు సాయి చరణ్



**నర్సాపూర్ నవభూమి :** దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టి పల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహా దాత,అప్పాజీపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండప నిర్వాహకులకు రూ.20వేల నగదును, ఎమ్ఎస్ఆర్ యువసేన అధ్యక్షులు మన్నె సాయిచరణ్ దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అప్పాజీపల్లి దుర్గాభవాని ఉత్సవ కమిటీ నిర్వాహకులు సాయిచరణ్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని సునీత వెంకట్ గౌడ్(గజినీ) .ధనరాజ్. యాదగిరి. భాగేష్. తిరుపతి నర్సింలు. సురేష్. సురేందర్. యాదగిరి. వేణు. దుర్గాప్రసాద్. ఎగొండా. రాకేష్. రాజు.శరత్. అశోక్. కృష్ణ. శేకులు. ప్రవీణ్. అశోక్. రవీందర్. భూపాల్. దుర్గయ్య. భూమేష్. శ్రీహరి. శివకోటి. ఏగొండ మహేష్. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### శివాలయ కమిటీ సభ్యులు





**నర్సాపూర్ నవభూమి :**ఆదిశక్తి పరాశక్తి అయినటువంటి దుర్గా భవాని మాత ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని మండల కేంద్రమైన కొల్చారం శివాలయ ప్రాంగణంలోని దుర్గ భవాని ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు .నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గ భవాని మాత లలిత త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కొల్చారం మండల కేంద్రంలోని దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించడం అదృష్టంగా భావిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో దేదీప్యమానంగా గ్రామమంతా వెలసిల్లాలని దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ పూజా కార్యక్రమంలో పాల్గొని మాత కృపకు పాత్రులు కాగలరని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. అమ్మవారికి నిర్వహించిన పూజలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక మంగళ హారతులు పట్టి ఆధ్యాత్మిక పాటలతో కొలిచారు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదుగురు భక్తులు దుర్గామాత మాలధారణ ధరించారు కండువాలు ధరించి దీక్షబూనారు. ఈ కార్యక్రమంలో పట్లూరి నర్సింలు, జూలకంటి నాగేందర్, జూలకంటి సంగమేశ్వర్, జి రాజి రెడ్డి, పెద్దాపురం అశోక్, పెద్దాపురం రమేష్, బొజ్జ వెంకటరమణ, తమ్మలి సంతోష్, సిహెచ్ సంతోష్, ముత్యం రఘు, అశోక్ గౌడ్, పి శ్రీధర్ గౌడ్, సత్యనారాయణ, రాజేందర్ గౌడ్, మాల ధారణ భక్తులు కృష్ణ గౌడ్, క్రాంతి కిరణ్ గౌడ్, దీక్షిత్ గౌడ్, వెంకట్, సాయి కృష్ణ గౌడ్, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## అన్నపూర్ణ దేవి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- కొలిచిన భక్తులకు కొంగు బంగారం.. బంగారం మైసమ్మ తల్లి
- ముదిరాజ్ నాయకులు శ్రీధర్ వర్మ



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** అన్నపూర్ణ దేవి ఆశీస్సులు అందరిపై ఉండాలని పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు ఆకాంక్షించారు. షాద్ నగర్ కేశంపేట్ బైపాస్ ఎంతో పురాతనమైన శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయ నిర్వాహకులు అందే మోహన్, అందే శ్రీకాంత్ ఆధ్వర్యంలో దేవిశరన్నవరాత్రి లో భాగంగా శనివారం షాద్నగర్ వాస్తవ్యులు మహేష్ వర్మ భాగ్యరేఖ ముదిరాజ్, శ్రీధర్ వర్మ విజయలక్ష్మి ముదిరాజ్ దంపతులు మరియు గుడాల గిరిబాబు, భాగ్యలక్ష్మి దంపతులు పిట్టల అంజిబాబు మాధవి దంపతులు, దేవి శరన్నవరాత్రిలో మూడవరోజు అయిన అన్నపూర్ణాదేవి మహేశ్ వర్మ భాగ్యరేఖ, శ్రీధర్ వర్మ విజయలక్ష్మి, గిరిబాబు భాగ్యలక్ష్మి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు అమ్మవారికి 111 లడ్డుతో హారతి ఇచ్చారు. ఆ చల్లని తల్లి దీవెనలు అందరిపై ఉండాలని అన్నపూర్ణాదేవి ఆశీస్సులు పాడిపంటలతో ప్రజలు సంతోషంగా ఉండాలని కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూజ నిర్వహించిన వారు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నపూర్ణాదేవి అలంకరణలో సాక్షాత్తు దుర్గాదేవి రూపమైన మూడవరోజు అన్నపూర్ణాదేవి అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మంగ అశోక్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు ప్రదీప్ ముదిరాజ్, రాజేష్ యాదవ్, పెద్దలు మంగ వెంకటేష్, అందె పైలయ్య, చింతగూడెం అంజయ్య, టైలర్ రమేష్, అశోక్, తుమ్మల గణేష్, విట్యాల శ్రీకాంత్, స్వామి, రాజు, స్వామి కుమార్, స్వామి, బాలు, పనింద్ర, గుడాల కార్తీక్ వర్మ, శ్రీ దత్తవర్మ, కొండయ్య గడ్డమీద, రమేష్ అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులే రాజ్యమేలా

- 51 శాతం ముదిరాజులున్న పదవుల్లో మాత్రం అగ్రవర్ణాలు
- ముదిరాజ్ యువతీ యువకులు ఏకం కావాలి రాజ్యాధికారం సాధించాలి
- ముదిరాజ్ జాతీయ మహాసభ కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్









**వికారాబాద్ అక్టోబర్ 5 నవ భూమి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో ముదిరాజ్ కులాస్తులే రాజ్యమేలాలని 51 శాతం కంటే ఎక్కువగా ఉన్న ముదిరాజ్ కులాస్తులను ఓటు బ్యాంకుగా వాడుకొని అగ్రవర్ణాలు అన్యాయం చేస్తున్నారని జాతీయ ముదిరాజ్ మహాసభ కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ పేర్కొన్నారు ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ముదిరాజ్ కులాస్తులు అందరూ ఏకమై స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ ఎంపిటిసి సర్పంచ్ వార్డు సభ్యులు గెలుచుకునే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు ప్రతి గ్రామంలో ముదిరాజ్ యువకులు కమిటీ ఏర్పాటు చేసుకొని ప్రజలందరినీ చైతన్యవంతం చేయాలని ఆయన సూచించారు బీహార్ రాష్ట్రంలో ఇప్పటికే కుల గణన జరిగి అధిక స్థానాలు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎంపీలు ముదిరాజ్ కులాస్తులే ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో కూడా కుల గణన జరిగితే అత్యధిక స్థానాలు ముదిరాజ్ కులాస్తులే గెలుచుకునే అవకాశం ఉందని ఆయన సూచించారు రాష్ట్రంలో కూడా కుల గణన జరిగితే బీసీలందరికీ న్యాయం జరుగుతుందని అందులో భాగంగానే ముదిరాజ్ కులాస్తులకు ఎక్కువ న్యాయం జరుగుతుందని ఆయన సూచించారు ప్రతి గ్రామస్థాయిలో గ్రామస్థాయి కమిటీలు మండల స్థాయి కమిటీలు జిల్లా స్థాయి కమిటీలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సోషల్ మీడియా ద్వారా ప్రచారాలు మమ్మలం చేసుకొని ముదిరాజ్ కులాస్తులను ఏకతాటిపై తీసుకువచ్చే బాధ్యత జిల్లా కమిటీ పై ఆధారపడి ఉందని ఆయన అన్నారు ప్రతి నియోజకవర్గంలో అన్ని హక్కులతో కూడిన ముదిరాజ్ భవనాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు జిల్లా కేంద్రంలో కూడా ముదిరాజ్ భవనం సమావేశ మందిరం ఏర్పాటు చేసుకోవాలని అందుకు పది మందితో కూడిన కమిటీని ఏర్పాటు చేసి అందర్నీ బాధ్యులు చేస్తే బాగుంటుందని ఆయన సృష్టించారు ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆర్ శ్రీనివాస్ ముదిరాజ్ మాజీ ఎంపీపీ రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకుడు నర్సింలు ముదిరాజ్ వికారాబాద్ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ రాజ్ ముదిరాజ్ మాజీ జెడ్పిటిసి రామ్ చంద్రయ్య స్థానిక కౌన్సిలర్ గోపాల్ ముదిరాజ్ వికారాబాద్ జిల్లా నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ ముకుంద ముదిరాజ్ నాగేష్ ముదిరాజ్ లాలయ్య ముదిరాజ్ జిల్లాలోని వివిధ మండలాల ముదిరాజ్ కులాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

### ప్రతి ఏటా విగ్రహ దాత ఎం.సందీప్ కుమార్ అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పోల నవీన్ కుమార్





**కౌడిపల్లి (నవభూమి) :** ఆదివారం రోజున మండల కేంద్రం లో హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గా భవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భవాని మాతను ప్రాదించడం జరిగింది అని వారు చెప్పారు. పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మెన్ చంద్ర గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా , కౌడిపల్లి బిఆర్ఎస్ నాయకులు పొల నవీన్ కుమార్, ఎం.సందీప్ కుమార్, ఇ.కిషన్, బంజే సంగప్ప, రవి సగర్, కుత్బోధిన్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



**కాటారం,అక్టోబర్ 6 నవభూమి ప్రతినిది** ,:కాటారం మండల కేంద్రం లోని ఇప్పలగూడెం నేతకాణి కులానికి చెందిన కొండ రాజబాబు (42)పురుగుల మందు త్రాగడంతో కుటుంబసభ్యులు గమనించి వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. ఆదివారం రోజున ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు.ఇతను పోయినా సంవత్సరం ఐదు ఎకరాల ప్రత్తి,పది గుంటల మిర్చి పంట వేశాడు.దిగుబడి లేక,సరైన రేటు లేక నష్టం రావడంతో ఈ సంవత్సరం కూడా పంటలు సరిగా పండక,దిగుబడి లేక పోవడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని గ్రామస్తులు తెలిపారు.అటు పంటలో నష్టం,ఇటు ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబసభ్యుల రోదన లు మిన్నంటాయి.ఈ కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని ఇప్పలగుడెం వాసులు కోరుతున్నారు.

# ధరల మోత..కల్తీ కలవరం

**సిద్దిపేట–నవభూమి :** వంట నూనెల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా యి. దీనిని ఆసరాగా చేసుకుని మార్కెట్‌లో కల్తీనూనెల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వివిధ రకాల బ్రాండ్ల పేర్లతో.. రంగురంగుల ప్యాకెట్లతో అమ్ముతూ అడ్డగోలుగా సంపాదిస్తున్నారు. కల్తీలపై చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మెదక్, నర్సాపూర్, జహీరాబాద్, పటాన్‌చెరు, నారాయణ్ ఖేడ్, సంగారెడ్డి పట్టణ కేంద్రాలు కల్తీ నూనెలకు కేంద్రాలుగా మా రాయి.

# ప్రతి పౌరుడు స్వచ్ భారత్‌లో భాగస్వాములు కావాలి

### వికారాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీ కోఆర్డినేటర్ "వడ్ల నందు









**వికారాబాద్ా అక్టోబర్ 6 నవభూమి జిల్లా ప్రతినిధి :** దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపులో భాగంగా వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు కొత్తగడి సమీపంలోని బంగారు మైసమ్మ ఆలయం ఆవరణలో బిజెపి నాయకులు స్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయం వద్ద పూజ కార్యక్రమాలు నిర్వహించే భక్తులు, వ్యర్థ పదార్థాలను అక్కడ ఏర్పాటు చేసిన చెత్తకుండీల వద్దనే వేయాలని ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి, లెక్చరర్ జిన్నారం మోహన్ రెడ్డి ,విజయ కుమార్ ,మాజీ ఎంపీటీసీ శరణ రెడ్డి , బీజేపీ మండల ఉపాధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం పని చేయాలి: మెదక్ విభాగ్ ప్రచార ప్రముఖ్ బండి వెంకటేశ్వర్లు





**పాపన్నపేట–నవభూమి :** ప్రపంచ దేశాలకు దిశా నిర్దేశం చేసే సత్తా భారతదేశంకు ఉందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) మెదక్ విభాగ్ ప్రచార ప్రముఖ్ బండి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. విజయదశమి ఉత్సవం, ఆర్ఎస్ఎస్ శత జయంతి ప్రారంభ ఉత్సవాలలో భాగంగా పాపన్నపేట, టేక్మాల్ మండలాల ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాపన్నపేట మండల కేంద్రంలో పదసంచాలన్ భారీ ఎత్తున నిర్వహించారు. గ్రామ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి నెహ్రూ విగ్రహం వద్ద వక్త బండి వెంకటేశ్వర్లు ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలని, ఈదేశంలో మనం పుట్టడం గర్వకారణం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని, ఎక్కడ ఏ చిన్న ఆపద వచ్చినా ముందుగా వారికి సహాయ సహకారాలు అందించేది ఆర్ఎస్ఎస్ అని కొనియాడారు. ఇందులో భాగంగా కండ కార్యవాహ దుర్గేష్, తోట రవీందర్, కృష్ణ రెడ్డి, సుంకరి సాయిలు, కృష్ణ రెండు మండలాల ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

# రైతుల ఖాతాలోకి ప్రధాని నరేంద్ర మోడీ పిఎం కిసాన్ నిధులు విడుదల

### మండల బీజేవైఎం అధ్యక్షుడు ఆశి రెడ్డి





**వికారాబాద్ా అక్టోబర్ 5 నవభూమి జిల్లా ప్రతినిది,:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతుల పెట్టుబడి సహాయం కోసం సంవత్సరానికి 6000 రూపాయలు మొదటి సఫా 2000 రూపాయలు ఎనిమిదవ విడత కొనసాగుతుందని మండల బీజేవైఎం అధ్యక్షుడు ఆశీ రెడ్డి పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నప్పటికీ ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం ద్వారా సంవత్సరానికి ఎనిమిది వేల రూపాయలు ఎకరానికి మొదటి విడత 2000 రూపాయలు దసరా కానుకగా ఇస్తున్నారని అవి ఇప్పటికే రైతు ఖాతాలో జమ అవుతున్నాయని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు ఇప్పటికే విడుదల కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం బూటకపు ప్రచారం చేసి రైతులను మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం ద్వారా దసరా నాటికి మొదటి జఫ్హా నిధులు ఎకరానికి 2000 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని ఆయన అన్నారు రైతుల ప్రయోజనాల కోసమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్తశుద్ధితో ఈ పథకాన్ని గత ఎనిమిది సంవత్సరాల క్రితం ప్రారంభించారని అప్పటినుండి వరుసగా ఈ పథకం కొనసాగుతుందని రైతులు గమనించాలని ఆయన స్తుతించారు ప్రస్తుతం రైతుల దిగులు చెందకుండా ఉండి ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకానికి దరఖాస్తు చేసుకొని వారు కూడా ఇప్పుడైనా దరఖాస్తులు చేసుకొని లబ్ధి పొందాలని ఆయన రైతులను చూపించారు

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సుహాసిని రెడ్డి



**నర్సాపూర్ నవభూమి :** మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మెన్ గా సుహాసిని రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చిలుముల సుహాసిని రెడ్డి మొదటి నుండి రాజకీయ నేపథ్యంలో కుటుంబం కావడంతో ఆమె కూడా నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రతినిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలను నిరంతరం తెలుసుకుంటూ రాష్ట్ర, నియోజకవర్గ నాయకుల సహకారంతో సమస్యలను పరిష్కరించుకుంటూ ప్రజల మన్నలను పొందుతూ గత ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనకంటూ ప్రత్యేక పాత్ర సంతరించుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కు మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డికి వివిధ హెూదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు తనపై నమ్మకం ఉంచి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సింగూరుకు కొనసాగుతున్న వరద



**పుల్కల్–నవభూమి :** సంగారెడ్డి జిల్లా పుల్క ల్ మండలంలోని బాగారెడ్డి సింగూరు ప్రాజెక్టుకు శనివారం వరద కొనసాగడంతో రెండు గేట్లు ఎత్తి దిగువకు 16,284 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. విద్యుదుత్పత్తి కోసం జెన్కోకు 2823 క్యూసెక్కులు విడుదల చేశారు. 14168 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో , 19107 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో విడుదల చేసినట్లు ప్రాజెక్టు ఏఈ మహిపాల్ రెడ్డి తెలిపారు.